ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM

మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

బుధవారం , 28, అక్టోబర్ , 2026

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY https://epaper.prajavaani.net

## కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర
# అన్యాయం జరిగిందని ఆరోపణ

- తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు
- కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్
- 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ జాబితా అత్యంత అశాస్త్రీయంగా, పక్షపాత ధోరణితో ఉందని ఆయన ఆరోపించారు. కేవలం మొక్కుబడిగా ఈ జాబితాను తయారు చేశారని మండిపడ్డారు.ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బండి సంజయ్ అన్నారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా జాబితాలో చేర్చకపోవడం ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోందన్నారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. పంట పొలాలు బీళ్లుగా మారినా, ప్రజలు తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.నష్టపరిహారం ఖర్చులు తప్పించుకోవాలనే ఉద్దేశంతోనే కరీంనగర్‌ను ఉద్దేశపూర్వకంగా విస్మరించారా? అని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులతో మాట్లాడితేనే కరవు తీవ్రత స్పష్టంగా తెలుస్తుందని సూచించారు. కరవు మండలాలను ఏ ప్రాతిపదికన, ఏ గణాంకాల ఆధారంగా గుర్తించారో తెలుపుతూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి మండలానికి వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంట నష్టం, భూమిలో తేమ వంటి అంశాలను విడివిడిగా పరిశీలించి, అర్హులైన అన్ని మండలాలను జాబితాలో చేర్చాలని కోరారు. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో భారీగా
# ఐఏఎస్‌ల బదిలీలు.
### కీలక శాఖలకు కొత్త అధికారులు




హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణ ప్రభుత్వం పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చేపట్టింది. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ బదిలీలు, పోస్టింగులకు సంబంధించి న ఉత్తర్వులు జారీ చేసింది. జయేష్ రంజన్‌కు పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించగా.. వికాస్ రాజ్‌కు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. నవీన్ మిట్టల్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాబివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలు అప్పగించింది. శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ, ఏ.వాణి ప్రసాద్‌కు క్రీడలు, హెరిటేజ్ తెలంగాణ బాధ్యతలు కేటాయించింది. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించగా, కె. ఇలంబర్తిను రవాణా శాఖ కార్యదర్శిగా నియమించింది.ఇతర మార్పుల్లో భాగంగా సర్ఫరాజ్ అహ్మద్‌కు జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలు అప్పగించారు. శృతి ఓజాకు మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల బాధ్యతలు కేటాయించారు. ముషర్రఫ్ అలీ ఫారూఖీకి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ సంగీత సత్యనారాయణను మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమించారు. జితేష్ వి. పాటిల్‌కు టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఆర్ఈడీసీఓ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేరుతో ఉత్తర్వులు విడుదలయ్యాయి.

## ఏపీలో లేని క్రాప్ హాలీడే
# తెలంగాణలో ఎందుకు?



హైదరాబాద్: తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకొస్తామంటున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు బహిరంగ సవాల్ విసిరారు. గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చి నిరూపిస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని, లేదంటే మంత్రి ఉత్తమ్ రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ తెలంగాణభవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు. గతంలో చంద్రబాబు పట్టిసీమ మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తే, కాంగ్రెస్ దేవాదుల మోటార్లను ఎందుకు నడపలేకపోయిందో చెప్పాలని, దీనిపై తక్షణమే వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం
## యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

- ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు తాత్కాలిక ఊరట
- ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు కోర్టు నోటీసుల జారీ
- కేసు తదుపరి విచారణ నవంబర్ 6కు వాయిదా



హైదరాబాద్ :ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయన పాస్‌పోర్ట్‌కు సంబంధించి జారీ అయిన నోటీసుల విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఫార్ములా ఈ కేసులో విచారణ జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్ పాస్ పోర్ట్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి (ఆర్‌పీ వో) లేఖ రాసింది. ఏసీబీ అభ్యర్థన మేరకు పాస్ పోర్ట్ అధికారులు కేటీఆర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, పాస్‌పోర్ట్ నోటీసుల ప్రక్రియలో యథాతథ స్థితిని పాటి ంచాలని ఆదేశించింది. ప్రతివాదులుగా ఉన్న ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, వారి వాదనలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో సమర్పించాలని సూచించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను నవంబర్ 6వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకునే ప్రక్రియకు ప్రస్తుతానికి అడ్డుకట్ట పడినట్లయింది.

## 'భారతీయ వ్యాపార సంస్థలు మోదీ, షా
# ఆటవస్తువులు కావు


రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు.

న్యూఢిల్లీ: టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్నియామకం నేపథ్యంలో చెలరేగిన వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతీయ వ్యాపార రంగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ ఆటవస్తువులా చూస్తున్నారని ఆరోపించారు. దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు ఈ విషయాలపై మాట్లాడటానికి భయపడుతున్నారని 'ఎక్స్' వేదికగా తెలిపారు."టాటా సంస్థను నేరపూరితంగా నాశనం చేస్తున్నారు. అయినా ఒక్క వ్యాపారవేత్త కూడా దీనిపై మాట్లాడడానికి సాహసించడం లేదు. మీరు ఇంకెంత కాలం మౌనంగా ఉంటారు? వాళ్లు మిమ్మల్ని పూర్తిగా లొంగదీసుకునేంత వరకా? భారతీయ వ్యాపార రంగం మోదీ, షాల ఆటవస్తువు కాదు. మీకు ధైర్యం లేదు, కానీ మాకు ఉంది. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా మేము కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తాం." అని రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు.

# తెలంగాణలో కరవు కోరలు.
### 31 జిల్లాల్లో 365 మండలాల్లో తీవ్ర ప్రభావం.



హైదరాబాద్ :తెలంగాణలో నెలకొన్న ఎల్‌నీనో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 33 జిల్లాలకు గాను పెద్దపల్లి, హైదరాబాద్ మినహా 31 జిల్లాల్లోని 365 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్లు ప్రకటించింది. వీటిలో 111 మండలాల్లో తీవ్రస్థాయిలో, 254 మండలాల్లో మధ్యస్థంగా కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎల్‌నీనో ప్రభావంతో తగ్గిన వర్షపాతం ఈ ఏడాది వర్షాకాలంలో (జూన్ నుండి సెప్టెంబరు) ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 740.6 మి.మీ. ఉండాల్సింది పోయి కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. వానాకాలం పంటల సీజన్ అక్టోబరు 30తో ముగుస్తుండటంతో విపత్తుల నిర్వహణ చట్టం-2005 ఆధారంగా ఈ కరవు మండలాల ప్రకటనను విడుదల చేశారు.

## ఆర్నబ్ తుఫాన్‌పై
# సీఎం చంద్రబాబు సమీక్ష..
### సీసీ కెమెరాలతో పరిస్థితుల పరిశీలన



అమరావతి, అక్టోబర్ 28: రాష్ట్రంలో ఆర్నబ్ తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ..అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు ఇస్తున్నారు.తాజాగా సెక్రటేరియెట్‌లోని ఆర్టీజీఎస్ నుంచి సీసీ కెమెరాల ద్వారా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని పరిశీలించారు. ఆర్నబ్ తుఫాన్ గమనాన్ని.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలోని పరిస్థితిని సీఎంకు ఆర్టీజీఎస్ అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడంతో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారులతో పాటు ఇతర చోట్ల ఏమైనా చెట్లు విరిగిపడితే వెంటనే తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ వివరించారు. మనమిత్ర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్టు సీఎం

# పోచారంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### బొడ్రాయి వద్ద కేక్ కట్ చేసి.. రక్తదాన శిబిరానికి తరలిన యువకులు

**కూసుమంచి, ప్రజావాణి:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పోచారం గ్రామంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యువకులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి బయలుదేరారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు యువకులు ముందుకు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు




రామసాయం వెంకట్ రెడ్డి, రామసాయం బాలకృష్ణారెడ్డి, ఇందుర్తి



వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ సలవాది గురుమూర్తి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులూ.!ఓటు నమోదు చేసుకోవాలి..

### బిజెపి మండల అధ్యక్షులు చందు రాజకుమార్



**ప్రజావాణి, నెల్లికుదురు:** వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు చందు రాజకుమార్ యాదవ్ పట్టబద్రులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ నవంబర్ 6 తో ఓటు నమోదు గడువు ముగియనున్న దృష్ట్యా డిగ్రీ 2003 వరకు ఉత్తీర్ణులైన యువతి యువకులందరూ ఓటర్లుగా నమోదు కావాలన్నారు. పట్టభద్ర ఓట్లు ఎంతో విలువైన వన్నారు. దేశం కోసం ఆలోచన చేసేవారు పట్టభద్ర యువకులేనని మీ పవిత్ర ఓటును సరైన వ్యక్తులకు వేసే సమయం ఆసన్నమైందన్నారు. అవినీతిరహిత పాలన,దేశ రక్షణ,అభివృద్ధి, ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రగామిగా నిలిపే వారిని ఎన్నుకోవడంలో డిగ్రీ యువత కీలకమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటడానికి యువత మిస్ కాకుండా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు

# పసరలో G+ నిర్మాణాలపై అనుమానాలు.. 29/A పర్మిషన్ ఉందా?

- **పసరలో అక్రమ కట్టడాల కోట.. అధికారులకు కనబడట్లేదా?**
- **కళ్లు మూసిన పంచాయతీ.. పసరలో పుట్టుకొస్తున్న అక్రమ భవనాలు.**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)** గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో +ం నిర్మాణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన రహదారి వెంట పలు భవనాలు విధానంలో నిర్మాణం జరుగుతున్నాయి. అయితే వాటికి సరైన పర్మిషన్లు ఉన్నాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారి ంది. ముఖ్యంగా 29/ూ నెంబర్ లో జరుగుతున్న నిర్మాణంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ నుంచి




పర్మిషన్ తీసుకున్నారా లేక అక్రమంగా నిర్మిస్తున్నారా అని చర్చ నడుస్తోంది. పసర గ్రామం రోజురోజుకు అభివృద్ధి చెందుతుండటంతో నిర్మాణాలు జోరందుకున్నాయి. కొందరు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా భవనాలు కడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. +ం పర్మిషన్ లేకుండా నిర్మిస్తే భవిష్యత్తులో కూల్చివేతలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే గ్రామంలో ఇదే తరహా నిర్మాణాలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్మిషన్ లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి వాస్తవాలు వెల్లడించాల్సిఉంది.

# మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

### 10 లక్షల తో భవన నిర్మాణం, స్థలదాతకు బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి అభినందనలు



**బూర్గంపాడు మండలం మన (ప్రజావాణి) న్యూస్ అక్టోబర్ 28 ,**
బూర్గంపాడు మండలం లోని బుడ్డగూడెం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎంపీడీవో జమలారెడ్డి భూమి పూజ చేశారు. వి -బి జి -రాంజీ -నిధుల ద్వారా10 పది లక్షల రూపాయలు అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి. పొదుపు రుణాలు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించడానికి సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీడీవో జమల రెడ్డి తెలిపారు. భవన నిర్మాణానికి స్థల కేటాయించిన స్థలదాత షోడే కుషిదా తోలయ్యను అభినందించారు. అనంతరం గ్రామంలో సోడే ఉమాదేవి ఫారం ఫండ్ పథకం అమలు తీరును పరిశీలించారు. చేపడుతున్న అభివృద్ధి పథకం పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి లక్ష్మీ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సోంపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ మున్సిపాలిటీలో ప్రజాధనం ఖర్చుపై సమగ్ర విచారణ జరపాలి!

- **టెండర్ల నుంచి పండుగ ఖర్చుల వరకు ప్రతి రూపాయికి లెక్క చెప్పాలి!**
- **కూకట్ల సంతోష్ కుమార్ యాదవ్**
- **ఇంచార్జ్, తెలంగాణ రక్షణ సేన పార్టీ**
- **హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం**

**మీడియా మిత్రులకు నమస్కారం.**

**హుజూరాబాద్ :** ఈరోజు నేను మీ ముందుకు రావడానికి ప్రధాన కారణం హుజూరాబాద్ మున్సిపాలిటీలో ప్రజాధనం ఎలా ఖర్చు చేస్తున్నారు? టెండర్లు ఏ విధంగా నిర్వహిస్తున్నారు? ప్రజల సొమ్ముకు అధికారులు, పాలకవర్గం సరైన లెక్కలు చూపిస్తు న్నారా? అనే అంశాలను ప్రజల దృష్టికి తీసుకురావడమే.
ధూప అయినప్పుడే బాయి తవ్వినట్టుగా. పైసల్ అవసరమ ంన్నప్పుడు ఉత్సవాల పేరిట ధనాపహరణం. ??
పాలకపక్షం ధనదాహం తీర్చానికి ాూవీగా మారిన కాంట్రాక్టరా? మున్సిపాలిటీ నిధుల దుర్వినియోగానికి సహకరిస్తున్న దీ=ూ, దీజీూ కౌన్సిలర్లు.?పార్టీలు వేరు... ప్రయోజనాలు ఒక్కటేనా???
మరి దీ=ూ, దీజీూ కౌన్సిలర్లకు ప్రతిపక్ష హోదా ఎందుకు?
ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటే ప్రశ్నించాల్సిన బాధ్యత లేదా? ఎందుకు మౌనం వహిస్తున్నారు?ప్రతిపక్ష హోదా పదవుల కోసమా... ప్రజల పక్షాన పోరాడటానికా?ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే డబ్బు ఎవరి సొంతం కాదు. అది ప్రజల కష్టార్జితం. ఆ డబ్బును ఖర్చు చేసే ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. హుజూరాబాద్ మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల ఖర్చులు, రావణాసురుడి విగ్రహం ఏర్పాటు, వివిధ టెండర్లు, వినాయక నిమజ్జనం పనులు, మున్సిపల్ వాహనాల వినియోగం వంటి అంశాలపై అనేక ప్రశ్నలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేను ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో ఈ ప్రశ్నలు అడగడం లేదు. ప్రజాధనానికి సంబంధించిన అంశాలపై స్పష్టత రావాలనే ఉద్దేశంతోనే మాట్లాడుతున్నాను. మొదటగా, 40 అడుగుల రావణాసురుడి విగ్రహం గురించి మాట్లాడుకుందాం. హుజూరాబాద్ మున్సిపాలి టీలో రావణాసురుడి విగ్రహం ఏర్పాటు కోసం 40 అడుగుల ఎత్తుతో ఒప్పందం కుదిరినట్లు సమాచారం ఉంది. అయితే, అక్కడ ఏర్పాటు చేసిన విగ్రహం సుమారు 30 అడుగుల ఎత్తులోనే ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
నా ప్రశ్న ఒక్కటే.. ఒప్పందంలో 40 అడుగులు అని పేర్కొన్నప్పుడు, వాస్తవంగా ఏర్పాటు చేసిన విగ్రహం ఎత్తు ఎంత?అధికారులు స్వయంగా కొలతలు తీసి ప్రజలకు తెలియజేయాలి. ఒప్పంద పత్రాలు, వర్క్ ఆర్డర్, కొలతల రికార్డులు, బిల్లులను బహిర్గతం చేయాలి. ఒప్పందంలో పేర్కొన్న పనికి, వాస్తవంగా జరిగిన పనికి తేడా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
1. రెండవది, మున్సిపాలిటీలో టెండర్ల నిర్వహణపై స్పష్టత కావాలి. ఒకే కాంట్రాక్టర్‌కు పదేపదే పనులు దక్కుతున్నాయా? టెండర్లకు తగిన గడువు ఇస్తున్నారా? ఇతర కాంట్రాక్టర్లకు సమాన అవకాశం కల్పిస్తున్నారా? పనుల అంచనా వ్యయం, ఒప్పంద ధరలు, వాస్తవ ఖర్చుల మధ్య ఎంత తేడా ఉంది? ఈ వివరాలన్నీ ప్రజలకు తెలియాలి. టెండర్లు నిబంధనల ప్రకారం జరిగాయో లేదో ఉన్నతాధికారులు పరిశీలించాలి.
1. మూడవది, కాంట్రాక్టర్ పనులకు మున్సిపల్ వాహనాలు, సిబ్బందిని ఉపయోగిస్తున్నారా?
కాంట్రాక్టర్ తన ఒప్పందం ప్రకారం సమకూర్చాల్సిన యంత్రాలు,




వాహనాలు, సిబ్బందికి బదులుగా మున్సిపాలిటీకి చెందిన జేసీబీలు, డోజర్లు లేదా ఇతర వాహనాలు ఉపయోగించినట్లయితే, దానికి సంబంధించిన వివరాలు వెల్లడించాలి.
వాహనాల లాగ్‌బుక్స్, డీజిల్ ఖర్చులు, సిబ్బంది హాజరు రికార్డులు పరిశీలించాలి. కాంట్రాక్టర్ బిల్లుల్లో ఇప్పటికే యంత్రాల ఖర్చు చేర్చిన సందర్భంలో మున్సిపల్ వాహనాలు కూడా ఉపయోగించారా అనే అంశంపై విచారణ జరగాలి.
1. నాలుగవది, వినాయక నిమజ్జనం పనులకు సంబంధించిన టెండర్లపై అనుమానాలు ఉన్నాయి.
ఒక్కో పని విలువ రూ.99,000 చొప్పున తొమ్మిది పనులు కేటాయించినట్లు నాకు సమాచారం అందింది. ఈ పనులకు సంబంధించిన టెండర్ నోటీసులు, బిడ్డర్ల వివరాలు, అగ్రిమెంట్లు, వర్క్ ఆర్డర్లు, బిల్లులను పరిశీలించాలి. పనులను విడగొట్టి కేటాయించడ ఓం నిబంధనలకు అనుగుణంగా జరిగిందా? బహిరంగ టెండర్ ప్రక్రియ అవసరమైన చోట దాన్ని అనుసరించారా? అనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలి.
1. ఐదవది, పండుగల నిర్వహణ ఖర్చులపై పూర్తి వివరాలు ఇవ్వాలి. సద్దుల బతుకమ్మ, దసరా సందర్భంగా మున్సిపాలిటీలో లైటింగ్, జనరేటర్లు, బాణసంచా, విగ్రహం, బ్యానర్లు, ఫ్లెక్సీలు, గ్రీన్ కార్పెట్, సౌండ్ సిస్టమ్ వంటి అంశాలకు ఖర్చు చేసినట్లు చూపిస్తున్న మొత్తాలపై పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ప్రతి పనికి ఎంత అంచనా వేశారు? ఎంతకు ఒప్పందం చేసుకున్నారు? వాస్తవంగా ఎంత ఖర్చు చేశారు? పని పూర్తయినట్లు ఎవరు ధృవీకరించారు? బిల్లులు ఎవరు ఆమోదించారు? అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలి. ఇక్కడ నేను మరో విషయం స్పష్టంగా చెబుతున్నాను. పండుగలు నిర్వహించడం తప్పు కాదు. ప్రజలకు ఉత్సవాలు నిర్వహించడం కూడా అవసరమే. కానీ పండుగల పేరుతో ఖర్చు చేసే ప్రతి రూపాయికి సరైన లెక్క ఉండాలి. ప్రజాధనం విషయంలో పారదర్శకత తప్పనిసరి. 1. చైర్‌పర్సన్‌తో పాటు అన్ని పార్టీల కౌన్సిలర్లు స్పందించాలి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్‌పర్సన్ నాయకత్వంలో మున్సిపల్ పాలన కొనసాగుతోంది. కాబట్టి ఈ అంశాలపై చైర్‌పర్సన్ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, బీజేపీ కౌన్సిలర్లు కూడా ఈ అంశాలపై తమ వైఖరిని వెల్లడించాలి. ప్రజాధనం విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు వేర్వేరు ప్రమాణాలు ఉండకూడదు. ఇది ఏదో ఒక పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం కాదు. ఇది హుజూరాబాద్ ప్రజల డబ్బుకు సంబంధించిన విషయం. ఏ పార్టీ వారైనా తప్పు చేసినట్లు ఆధారాలతో తేలితే చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిజం కాకపోతే సంబంధిత వ్యక్తులు ఆధారాలతో సమాధానం చెప్పాలి. అలాగే బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్ల నుంచి పారిశుద్ధ్య పనులు, కార్యాలయ నిర్వహణ, పండుగల ఖర్చుల వరకు ప్రధాన వ్యయాలకు సంబంధించిన బిల్లులు, కొటేషన్లు, టెండర్లు, చెల్లింపుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
నేను తెలంగాణ రక్షణ సేన పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ప్రజల సమస్యలపై మాట్లాడుతున్నాను. ప్రజాధనం ఎలా ఖర్చవుతుందో తెలుసుకోవడం ప్రజల హక్కు. ఆ హక్కు కోసం ప్రశ్నించడం నా బాధ్యత. నా పోరాటం వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు. హుజూరాబాద్ ప్రజల కష్టార్జిత సొమ్ముకు న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ ప్రశ్నలు అడుగుతున్నాను. ఎవరినీ ముందుగానే దోషులుగా ప్రకటించడం నా ఉద్దేశం కాదు. నిజాలు బయటకు రావాలి, తప్పు జరిగితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
హుజూరాబాద్ మున్సిపాలిటీలో టెండర్లు, ఖర్చులు, కాంట్రాక్టులకు సంబంధించి ప్రజల్లో వస్తున్న ప్రశ్నలపై మీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలి. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే నాయకులు ప్రజాధనానికి సంబంధించిన ప్రశ్నలకు కూడా బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాలి. ప్రజాప్రతినిధులందరికీ నా విజ్ఞప్తి ఒక్కటే.. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పండి. పారదర్శకమైన పాలన అందించండి. 1. 40 అడుగుల రావణాసురుడి విగ్రహం ఒప్పందం, వాస్తవ కొలతలు, బిల్లులపై విచారణ జరపాలి.
2. సద్దుల బతుకమ్మ, దసరా, వినాయక నిమజ్జనం పనులకు సంబంధించిన టెండర్లు, అగ్రిమెంట్లు, వర్క్ ఆర్డర్లు, బిల్లులను బహిర్గతం చేయాలి. 3. టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలు పాటించారా లేదా పరిశీలించాలి. 4. కాంట్రాక్టర్ పనులకు మున్సిపల్ వాహనాలు, సిబ్బందిని ఉపయోగించినట్లయితే పూర్తి వివరాలు వెల్లడించాలి. 5. మున్సిపాలిటీలో జరిగిన ప్రధాన ఖర్చులపై సంబంధిత ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలి. 6. నిబంధనల ఉల్లంఘన లేదా ప్రజాధనానికి నష్టం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
చివరిగా హుజూరాబాద్ ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే.
మన డబ్బు.. మన మున్సిపాలిటీ.. మన హక్కు!
మన డబ్బుకు లెక్క అడగడం తప్పు కాదు. ప్రజాధనాన్ని కాపాడాలని ప్రశ్నించడం నేరం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం మన హక్కు, ప్రజాప్రతినిధులను జవాబుదారీగా నిలబెట్టడం మన బాధ్యత. అందుకే ఈ అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నాను. విచారణ నివేదికను ప్రజలకు వెల్లడించాలి. నిజాలు బయటకు వచ్చే వరకు, ప్రజాధనానికి న్యాయం జరిగే వరకు ప్రజల తరపున నా ప్రశ్నలు కొనసాగుతాయి.
జై తెలంగాణ! జై కవితక్క ! జై బీసీ!
కూకట్ల సంతోష్ కుమార్ యాదవ్‌ఇంచార్జ్‌తెలంగాణ రక్షణ సేన పార్టీహుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంఈ కారిక్రమంలో ు=ూ పార్టీ నియోజకవర్గం మహిళా నాయకురాలు పొన్నం శిరీష గారు, నియోజకవర్గ ూజ సెల్ నాయకులు బండ అశోక్ గారు మరియు దిటీ రమేష్ గారు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి.. ఏడుగురు పట్టివేత

**భూపాలపల్లి, అక్టోబర్ 27 (మన ప్రజావాణి):** భూపాలపల్లి జిల్లా ఘణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్పూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ దాడిలో ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి రూ.7,690 నగదు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న ఏడుగురిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘణపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు సమాచారం.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, అక్టోబర్ 28** ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని తెలంగాణ చౌరస్తా వద్ద డీసీపీ బి. రామ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలు, త్యాగాలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసుల ప్రాణత్యాగం బాధాకరమని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన సైకిల్ ర్యాలీ తెలంగాణ చౌరస్తా నుంచి ప్రారంభమై తహసీల్దార్ కార్యాలయం, సివిల్ ఆసుపత్రి, శివాలయం, పాత జెండా, పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి మీదుగా పూసాల ఎక్స్ రోడ్, వివేకానంద స్కూల్ వరకు కొనసాగింది. అనంతరం తిరిగి తెలంగాణ చౌరస్తాకు చేరుకోవడంతో ర్యాలీ ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్, మధుకర్, గట్ల సుధాకర్, సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సుల్తానాబాద్ మండల పాత్రికేయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com